


# ఉండుడి – ఉండకుడి

మనలో ప్రతి ఒక్కరము మన పిల్లలు మంచి వారిగా ఉండాలని కోరుకుంటాం. పిల్లలు చెడ్డ వారిగా ఉండి కుటుంబానికి, తలిదండ్రులకు చెడ్డ పేరు తీసుకురావాలని ఎవరు కోరుకోరు. అలాగే పరలోకపు తండ్రి తన పిల్లలు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో, ఎలా ఉంటే ఆయనకు మహిమ కలుగుతుందో, ఎలా ఉంటే ఆయన నామమునకు అవమానము కలుగుతుందో వాక్యములో స్పష్టముగా తెలియజేశారు. ఈ అంశాన్ని ధ్యానము చేసుకుందాం.

## దేవుడు మనము ఎలా ఉండాలని కోరుకుంటున్నాడు:-

1. విగ్రహము జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి:- 1యోహా 5:21 చిన్నపిల్లలారా, విగ్రహము జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి.

2. నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి:- 1పేతు 5:8 నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

3. మందకు మాదిరిగా ఉండుడి:- 1పేతు 5:3 మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి;

4. ప్రతి విధమైన కీడుకు దూరముగా ఉండుడి:- 1థెస్స 5:22 ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి.

5. ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి:- 1థెస్స 5:16 ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి.

6. ఒకనితో ఒకడు సమాధానముగా ఉండుడి:- 1థెస్స 5:13 వారి పనిని బట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు **ఒకనితోనొకడు సమాధానముగా ఉండుడి.**

7. సంపూర్ణులై యుండుడి:- 2కొరింథీ 13:11 తుదకు సహోదరులారా, సంతోషించుడి, **సంపూర్ణులై యుండుడి,** ఆదరణ కలిగి యుండుడి, ఏక మనస్సుగలవారై యుండుడి. సమాధానముగా ఉండుడి; ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును.

8. ఆదరణ కలిగి యుండుడి:- 2కొరింథీ 13:11 తుదకు సహోదరులారా, సంతోషించుడి, సంపూర్ణులై యుండుడి, **ఆదరణ కలిగి యుండుడి**, ఏక మనస్సుగలవారై యుండుడి. సమాధానముగా ఉండుడి; ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును.

9. ఏక మనస్సు గలవారై ఉండుడి:- 2కొరింథీ 13:11 తుదకు సహోదరులారా, సంతోషించుడి, సంపూర్ణులై యుండుడి, ఆదరణ కలిగి యుండుడి, **ఏక మనస్సుగలవారై యుండుడి**. సమాధానముగా ఉండుడి; ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును.

10. సమాధానముగా ఉండుడి:- 2కొరింథీ 13:11 తుదకు సహోదరులారా, సంతోషించుడి, సంపూర్ణులై యుండుడి, ఆదరణ కలిగి యుండుడి, ఏక మనస్సుగలవారై యుండుడి. **సమాధానముగా ఉండుడి;** ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును.

11. సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి:- రోమా 12:18 శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి.

12. ప్రత్యేకముగా ఉండుడి:- 2కొరింథీ 6:17 కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి **ప్రత్యేకముగా ఉండుడి;** అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు.

13. మెలకువగా ఉండుడి:- 1కొరింథీ 16:13 **మెలకువగా ఉండుడి,** విశ్వాసమందు నిలుకడగా ఉండుడి, పౌరుషము గలవారై యుండుడి, బలవంతులైయుండుడి;

14. విశ్వాసమందు నిలుకడగా ఉండుడి:- 1కొరింథీ 16:13 మెలకువగా ఉండుడి, **విశ్వాసమందు నిలుకడగా ఉండుడి**, పౌరుషము గలవారై యుండుడి, బలవంతులైయుండుడి;

15. పౌరుషము గలవారై యుండుడి:- 1కొరింథీ 16:13 మెలకువగా ఉండుడి, విశ్వాసమందు నిలుకడగా ఉండుడి, **పౌరుషము గలవారై యుండుడి,** బలవంతులైయుండుడి;

16. బలవంతులై యుండుడి:- 1కొరింథీ 16:13 మెలకువగా ఉండుడి, విశ్వాసమందు నిలుకడగా ఉండుడి, పౌరుషము గలవారై యుండుడి, **బలవంతులైయుండుడి;**

17. దుష్టత్వము విషయమై శిశువులుగా ఉండుడి, బుద్ధి విషయమై పెద్ద వారై యుండుడి:- 1కొరింథీ 14:20 సహోదరులారా, మీరు బుద్ధి విషయమై పసిపిల్లలు కాక దుష్టత్వము విషయమై శిశువులుగా ఉండుడి; బుద్ధి విషయమై పెద్ద వారలైయుండుడి.

18. ప్రభువు కొరకు ఎదురుచూచు మనుష్యుల వలె ఉండుడి:- లూకా 12:36 తమ ప్రభువు పెండ్లి విందు నుండి వచ్చి తట్టగానే అతనికి తలుపు తీయుటకు అతడెప్పుడు వచ్చునో అని అతని కొరకు **ఎదురుచూచు మనుష్యుల వలె ఉండుడి.**

19. సిద్ధముగా ఉండుడి:- మత్త 24:44 మీరనుకొనని గడియలో మనుష్య కుమారుడు వచ్చును గనుకనే మీరును **సిద్ధముగా ఉండుడి.**

20. ఉల్లాసముగా ఉండుడి:- జెక 9:9 సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి; యెరూషలేము నివాసులారా, **ఉల్లాసముగా ఉండుడి;** నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు.

21. **ధైర్యముగా ఉండుడి:-** యెష 35:4 తత్తరిల్లు హృదయులతో ఇట్లనుడి భయపడక **ధైర్యముగా ఉండుడి,** ప్రతిదండన చేయుటకై మీ దేవుడు వచ్చుచున్నాడు. ప్రతిదండనను దేవుడు చేయదగిన ప్రతికారమును ఆయన చేయును ఆయన వచ్చి తానే మిమ్మును రక్షించును.

22. **పరిశుద్ధులై యుండుడి:-** లేవి 20:7 కావున మిమ్మున మీరు పరిశుద్ధ పరచుకొని **పరిశుద్ధులై యుండుడి.** నేను మీ దేవుడనైన యెహోవాను.

23. **వివేకులై యుండుడి:-**కీర్త 2:10 కాబట్టి రాజులారా,**వివేకులై యుండుడి** భూపతులారా, బోధనొందుడి.

24. **జ్ఞానులై యుండుడి:-** సామె 8:33ఉపదేశమును నిరాకరింపక దాని నవలంబించి **జ్ఞానులై యుండుడి.**

25. **యెహోవా సన్నిధిని మౌనులై యుండుడి:-**జెక 2:13 సకలజనులారా, యెహోవా తన పరిశుద్ధమైన నివాసము విడిచి వచ్చుచున్నాడు, **ఆయన సన్నిధిని మౌనులై యుండుడి.**

26. **కనికరము గలవారై యుండుడి:-** లూకా 6:36 కాబట్టి మీ తండ్రి కనికరము గలవాడై యున్నట్టు మీరును **కనికరము గలవారై యుండుడి.**

27. **మంచి దానిని హత్తుకొని యుండుడి:-** రోమా 12:9 మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డదాని నసహ్యించుకొని మంచి దానిని **హత్తుకొని యుండుడి.**

28. **తగ్గు వాటి యందు ఆసక్తులై యుండుడి:-** రోమా 12:16 ఏడ్చు వారితో ఏడువుడి; ఒకనితో నొకడు మనస్సు కలిసి యుండుడి. హెచ్చు వాటి యందు మనస్సుంచక **తగ్గు వాటియందు ఆసక్తులై యుండుడి.** మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు.

29. **కృతజ్ఞులై యుండుడి:-** కొలస్సీ 3:15 క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండునియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు **కృతజ్ఞులై యుండుడి.**

30. **దీర్ఘశాంతము గలవారై యుండుడి:-** 1థెస్స 5:14 సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధి చెప్పుడి, ధైర్యము చెడిన వారిని ధైర్యపరచుడి,బలహీనులకు ఊతనియ్యుడి, అందరి యెడల **దీర్ఘశాంతము గలవారైయుండుడి.**

31. **లోబడియుండుడి:-** 1పేతు 2:16 స్వతంత్రులై యుండియు దుష్టత్వమును కప్పి పెట్టుటకు మీ స్వాతంత్ర్యమును వినియోగపరచక దేవునికి దాసులమని **లోబడియుండుడి.**

32. **ప్రేమగలవారై యుండుడి:-** 1పేతు 4:8 ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకని యెడల ఒకడు మిక్కటమైన **ప్రేమగలవారై యుండుడి.** దీన మనస్కులై యుండుడి.

33. **దీన మనస్కులై యుండుడి:-** 1పేతు 5:6 దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతి క్రింద **దీన మనస్కులై యుండుడి.**

## దేవుడు మనలను ఎలా ఉండకూడదని కోరుకుంటున్నాడు:-

1. బుద్ధి జ్ఞానములు లేని గుఱ్ఱము వలెనైనను, కంచర గాడిద వలెనైనను మీరు ఉండకుడి:- **కీర్త 32:9**
బుద్ధి జ్ఞానములు లేని **గుఱ్ఱము వలెనైనను, కంచర గాడిద వలెనైనను మీరు ఉండకుడి** అవి నీ దగ్గరకు తేబడునట్లు వాటి నోరు వారు తోను కళ్లెముతోను బిగింపవలెను.

2. విశ్వాసఘాతకులై యుండకుడి:- మలా 2:15 కొంచెముగానైనను దైవాత్మ నొందిన వారిలో ఎవరును ఈలాగున చేయలేదు. ఒకడు చేసినను ఏమి జరిగెను? దేవుని చేత సంతతి నొందవలెనని అతని యత్నము చేసెను గదా; కాగా మిమ్మును మీరే జాగ్రత్తచేసికొని, యౌవనమున పెండ్లి చేసికొనిన మీ భార్యల విషయములో **విశ్వాసఘాతకులుగా ఉండకుడి.**

3. అన్యజనుల వలె ఉండకుడి:- మత్త 6:7,8 మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనుల వలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు. మీరు వారి వలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగకే మునుపే మీకు అక్కరగానున్నవేవో ఆయనకు తెలియును.

4. అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి:- 2కొరింథీ 6:14 **మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి.** నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమిపొత్తు?

5. పరిహాసకులై యుండకుడి:- యెష 28:22 మీ బంధకములు మరి బిగింపబడకుండునట్లు **పరిహాసకులై యుండకుడి** భూమి యందంతట నాశనము ఖండితముగా నియమింపబడెను. ప్రభువును సైన్యములకధిపతియగు యెహోవా వలన నేను దాని సమాచారము వింటిని.

6. వేషధారుల వలె ఉండకుడి:- మత్త 6:16
మీరు ఉపవాసము చేయునప్పుడు వేషధారుల వలె **దుఃఖముఖులై యుండకుడి;** తాము ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు; వారు తమ ఫలము పొంది యున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.

7. విశ్వాస విషయములో మోమాటము గలవారై యుండకుడి:- యాకో 2:1
నా సహోదరులారా, మహిమా స్వరూపియగు మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన **విశ్వాస విషయము లో మోమాటము గలవారై యుండకుడి.**

8. మద్యపానాసక్తులై యుండకుడి:- తీతు 2:3
ఆలాగుననే వృద్ధ స్త్రీలు కొండెకత్తెలును, **మిగుల మద్యపానాసక్తులునై యుండక,** ప్రవర్తనయందు భయభక్తులు గలవారై యుండవలెననియు దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు

**9. మత్తులై యుండకుడి:-** 1థెస్స 5:8

మనము పగటి వారమైయున్నాము గనుక **మత్తులమై యుండక,** విశ్వాస ప్రేమలను కవచము, రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందుము.

**10. జ్ఞానము లేని వారై యుండకుడి:-** సామె 9:6

ఇక **జ్ఞానము లేనివారై యుండక** బ్రదుకుడి తెలివి కలుగజేయు మార్గములో చక్కగా నడువుడి.

**ముగింపు:-**

దేవుని పిల్లలుగా పిలువబడుతున్న మనము ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో పరిశుద్ధగ్రంథం స్పష్టంగా తెలియజేసింది. కనుక నీవు ఎలాఉన్నావు? దేవుడు కోరుకుంటున్నట్లు ఉన్నావా? లేక దేవుడు ఇలా ఉండకూడదని చెప్పినట్టు ఉన్నావా? మన బలహీనతలు సరిచేసుకొని దేవుడు కోరుకుంటున్నట్లు ఉండుటకు ఈ లెంటుని చక్కగా ఉపయోగించుకుందాం.

**అట్టి కృప ఆత్మ దేవుడు అందరికి అనుగ్రహించును గాక.**